ఉప్పల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

డాబాగార్డెన్స్ నాలాకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన షట్టర్లను తొలగించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న ఎల్లారెడ్డిగూడ గ్రామ సేవా సంఘం ప్రతినిధులు

చర్లపల్లి డివిజన్ శివనగర్‌లో సంక్షేమ సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, జనవరి 27: నియోజకవర్గ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలో శివనగర్ సంక్షేమ సంఘం నూతన భవనాన్ని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా శివనగర్ కాలనీలలో రహదారుల నిర్మాణం, తాగునీటి, డ్రైనేజీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డివిజన్‌లో సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, మహేశ్‌గౌడ్,కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్, చక్రీపురంలోని చక్రీ విద్యానికేతన్‌లో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెయిర్‌ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ప్రారంభించారు.

పార్టీని బలోపేతం చేయాలి

ఉప్పల్: పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నేతలు శనివారం ఉప్పల్ ఎమ్మెల్యేను కలిశారు. ఈసందర్భంగా ఉప్పల్ డివిజన్ నేతలతో సమావేశమై మాట్లాడారు. ఉప్పల్ డివిజన్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టిని అందించడంపై అభినందించారు. ఇదేస్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లోను సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పి.జితేందర్‌రెడ్డి, వీరేశ్, వెంకటేష్, భరత్, దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

కాప్రా: కాప్రా డివిజన్ గోపాల్‌రెడ్డినగర్‌లో స్థానిక వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు హేమలత, శ్రీహరి, ఎంఎస్ కుమార్, ప్రసన్నకుమార్, బీఆర్ఎస్ నాయకులు నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం

కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ సమీపంలో డాబా గార్డెన్స్ బ్రిడ్జి వద్ద నాలాకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన షట్టర్లపై చర్యలు తీసుకోవాలని, వీటిని తొలగించి రోడ్డును వెడల్పు చేయాలని ఎల్లారెడ్డిగూడ గ్రామసేవా సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈమేరకు ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం ఇచ్చారు. ఎల్లారెడ్డిగూడ గ్రామసేవా సంఘం ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లు సమస్యలు తీర్చండి

కాప్రా/చర్లపల్లి: ఏఎస్‌రావు నగర్ డివిజన్ మ్యాపుల్ హోమ్స్ కాలనీలో వీధి దీపాల విద్యుత్ బిల్లు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు కాలనీ ప్రతినిధులు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కందుకూరి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు సాయిఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి, ధనసాగర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సాయి ప్రసాద్, ప్రసాద్, రాంరెడ్డి, కొండల్‌రెడ్డి, వినోద్, చక్రవర్తిరెడ్డి, రంగరాజు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ హోంమంత్రికి పరామర్శ

మల్కాజిగిరి, జనవరి 27: ఇటీవల అస్వస్థతకు గురైన మాజీ హోంమంత్రి మహమూద్ అలీని తెలంగాణ భవన్‌లో మైనార్టీ నాయకులు శనివారం కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ మైనార్టీ నాయకులు సయ్యద్ మోసిన్, అలీ, మహ్మద్ రఫిక్, మహ్మద్ సాబేర్ , ఫైయాజ్ , సయ్యద్ జావీద్, అతిక్ పాషా, మహ్మద్ జావీద్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

ఉప్పల్, జనవరి 27: నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం. పరమేశ్వర్‌రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను శనివారం కలిశారు. నియోజకవర్గంలోని సమస్యలు, పరిష్కారానికి చేపట్టాల్సిన పనులు, కేటాయించాల్సిన నిధులపై వినతిపత్రం అందజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

● మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

తిమ్మాయిపల్లిలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

కీసర, జనవరి 27: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండలం తిమ్మాయిపల్లిలోని ధర్మారం గ్రామంలో శనివారం కమ్యూనిటీహాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అనేది ఆటకెక్కుతుందని, వారు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోడం ఖాయమన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందిరలక్ష్మీనారాయణ, జడ్పీ వైస్‌చైర్మన్ వెంకటేశ్,తిమ్మాయిపల్లి సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ ప్రమీలఅమరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ భాగ్యమ్మ,బీఆర్ఎస్ నేతలు సుధాకర్‌రెడ్డి, నారాయణ, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాల మెరుగు

మేడ్చల్, జనవరి 27 : నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత అన్నారు. శనివారం కళాశాల విద్యార్థులకు ఉపాధి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు విశాఖపట్టణంకు చెందిన సీఎస్‌సీ అకాడమీతో ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ శ్రీలత, అకాడమి సలహాదారు రామ్మోహన్‌రావు అవగాహన పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సరోజారెడ్డి, ఏడీ అనురాగ్ రెడ్డి, డాక్టర్ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడను మరింత అభివృద్ధి చేసుకుందాం..

● దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్

దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్, కమిషనర్ రాజమల్లయ్య

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 2: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 2వ స్థానం లభించిన దమ్మాయిగూడ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకుందామని చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం ప్రణీత అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులను తీర్మానాలు చేశారు. అనంతరం పాలకవర్గం ఏర్పడి 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులను శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం

● ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 27: మున్సిపాలిటీ నిధులు రూ. 3 కోట్లతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు పోచారం మున్సిపాలిటీ పాలకవర్గం ఆమోదం తెలిపింది. శనివారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ సాధారణ సమావేశం జరిగింది. ఇప్పటి వరకు చేపట్టిన పనులను,కొత్తగా చేపట్టే పనులను త్వరగా పూర్తిచేయాలని సభ్యులు తీర్మానించారు. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు,భూగర్భ డ్రైనేజీనిర్మాణం చేపట్టాలని తీర్మానించారు.బాధ్యతలు చేపట్టి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. వైస్ చైర్మన్ రెడ్డ్యా నాయక్, కమిషనర్ వేమనరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి చేస్తాం..

● నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

కేక్ కట్ చేస్తున్న నాగారం చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 27: అందరి సహకారంతో నాగారం మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం సాధారణ సమావేశం చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రూ.3 కోట్ల 50 లక్షలతో నాగారం అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.కోటి 27లక్షలు, సాధారణ నిధులు రూ. కోటి 70 లక్షలు, పట్టణ ప్రగతి నిధులు రూ. 57.60 లక్షలతో సిమెంట్ రోడ్లు, అంతర్గత మురికి కాల్వల నిర్మాణం, ఇతర పనులు చేస్తామన్నారు.అనంతరం పాలకవర్గం ఏర్పడి నాలుగు ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్‌కట్ చేసిన చైర్మన్ కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్‌చైర్మన్ బి.మల్లేశ్‌యాదవ్,కమిషనర్ జి.రాజేందర్‌కుమార్,మేనేజర్ కే.చంద్రశేఖర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మచ్చేందర్‌రావుకు నివాళి

మల్కాజిగిరి, జనవరి 27: అల్వాల్‌లో మాజీ ఎమ్మెల్యే మచ్చేందర్ రావు పార్థివ దేహంపై పూలమాల ఉంచి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ కేశవరావు, ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు శాంతిశ్రీని వాస్ రెడ్డి, సబితాకిశోర్, ముషీరాబాద్ డీసీ తిప్పర్తి యాదయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కిశోర్, సురేందర్ రెడ్డి, ఆంజనేయులు, దయాకర్, రెడ్డిపల్లి శ్రీనివాస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

నేరేడ్‌మెట్‌లో అవగాహన కల్పిస్తున్న రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ మార్షల్స్

మల్కాజిగిరి/నేరేడ్‌మెట్, జనవరి 27: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత విషయంలో అవగాహన కలిగి ఉండాలని రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధులు అన్నారు. శనివారం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ మార్షల్స్ టూవీలర్స్‌తో ర్యాలీగా వెళ్తూ అవగాహన రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అదే విధంగా అల్వాల్‌లోని పల్లవి ప్రోగ్రెసివ్ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ గౌడ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైర్మన్ మాధవరెడ్డి, ప్రిన్సిపాల్ స్వర్ణలతరెడ్డి, ట్రాఫిక్ ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మందులను పంపిణీ చేస్తున్న డాక్టర్ భద్రారెడ్డి

ఘట్‌కేసర్,జనవరి 27: మల్లారెడ్డి దవాఖాన ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 4వ వార్డులో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డి ప్రారంభించి వైద్య పరీక్షల చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్,వైస్ చైర్మన్ మాధవరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు,ప్రజలు పాల్గొన్నారు.

విజ్ఞాన్ గ్రామర్ స్కూల్ ఆవరణలో..

మల్లాపూర్ : హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధి విజ్ఞాన్ గ్రామర్ స్కూల్ ఆవరణలో శనివారం తేజశ్రీ డెంటల్ వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మలరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధిపై కమిటీ ఏర్పాటు చేస్తాం..

రామంతాపూర్, జనవరి 27: హబ్సిగూడ డివిజన్ అభివృద్ధిపై కమిటీ ఏర్పాటు చేయాలని శనివారం డివిజన్ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా హబ్సిగూడ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బీవీ చారి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్నారు. మాజీ కౌన్సిలర్లు యాదగిరి, కైలాస్‌పతిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంజయ్‌జైన్,మనోహర్,శ్యామ్, వీరేందర్, శ్రీనివాస్, యాదమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

చర్లపల్లి, జనవరి 27: చర్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని సబ్‌స్టేషన్ ఏఈలు రవీందర్, పృథ్వీరాజులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ నవోదయ కాలనీ ఫీడర్, 11కేవీ సావన్ ఎలక్ట్రానిక్స్ ఫీడర్, 11కేవీ మైక్రో మిడియా ఫీడర్, 11 కేవీ ఐకాం ఫీడర్ 11కేవీ పారిశ్రామివాడ ఫేజ్-4, ఫేజ్-1, ఫేజ్-5ఫీడర్, భగవతి గ్రైనేట్స్ ఫీడర్ల పరిధిలోని నవోదయ ఇండస్ట్రీ, రైల్ విహార్ కాలనీ, బీఎన్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అదేవిధంగా సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ రుచి ఆయిల్ ఫీడర్, పారిశ్రామికవాడ ఫేజ్-4, 11కేవీ బెర్కో ఫీడర్, 11కేవీ పాయినీర్ ఫీడర్, 11కేవీ పాలిమార్ ఫీడర్, 11 కేవీ దేవి హైటెక్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరానిలిపివేస్తున్నామని తెలిపారు.

నేడు ఘట్‌కేసర్‌లో ఘట్‌మైసమ్మ జాతర

ఘట్‌కేసర్, జనవరి 27: ఘట్‌కేసర్‌లోని ఘట్‌మైసమ్మ జాతర ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ జాతరకు పరిసర ప్రాంతాలతోపాటు, నగరం, ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరుకానున్నారు. సీఐ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ జాతరకు ఎమ్మెల్యే మల్లారెడ్డి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

కాప్రా, జనవరి 27: కాప్రాసర్కిల్ పరిధిలోని పలు అక్రమ నిర్మాణాలను డిప్యూటీకమిషనర్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది శనివారం కూల్చివేశారు. కాప్రాడివిజన్ పంచశీల్ ఎంక్లేవ్ సమీపంలో ఓ నిర్మాణదారు అదనపు అంతస్తు నిర్మాణం చేపట్టగా, దీనిపై ఫిర్యాదులు రావడంతో పోలీసు బందోబస్తు మధ్య అక్రమ కట్టడాన్ని కూల్చి వేశారు. అలాగే చర్లపల్లి డివిజన్ పరిధిలో రెండు అక్రమనిర్మాణాలపై ఫిర్యాదు రావడంతో సదరు నిర్మాణాలను కూల్చివేసినట్టు టౌన్‌ప్లానింగ్ వర్గాలు తెలిపాయి.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం..

● మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మచ్చ బొల్లారం డివిజన్‌లో కాలనీ లేఔట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 27: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మచ్చ బొల్లారం డివిజన్ శ్రీసాయి కాలనీ, సూర్య ఎన్‌క్లేవ్ ఫేస్ 1, 2,కాలనీ, మురళీకృష్ణ కాలనీ, స్యూ ద్వారకాపురం కాలనీ, ఎంఈఎస్ కాలనీ, కాశీపురం కాలనీ, శ్రీనివాసిక కాలనీ, గ్రీన్లాండ్ ఎన్‌క్లేవ్, శాన్వీ హోమ్స్ కాలనీలలో ఎమ్మెల్యే పాదయాత్ర చేసి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. మురళీకృష్ణ ఎన్‌క్లేవ్‌లో తాగునీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలు విస్తరించడంతో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. సీసీ రోడ్లు, నల్లా కనెక్షన్‌లు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామన్నారు. కొన్ని సంవత్సరాలుగా సమస్యగా ఉన్న డ్రైనేజీ లైన్‌ను వేయడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు మంజూరు చేసిన కాలనీ లే ఔట్‌లను అధికారులతో సర్వే చేయించి శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. కాలనీ లే ఔట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాను కబ్జాకాకుండా కాపాడుతామని, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తొమ్మిది కాలనీల జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైన మన్మథరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.

మల్కాజిగిరి సర్కిల్ వినాయక్‌నగర్ బస్తీ రైల్వే ట్రాక్ పక్కలోని ఇండ్లలో నివసిస్తున్న వారికి రైల్వే అధికారులు నోటీసులు ఇచ్చారని, వాటి సమస్యను పరిష్కరించడానికి రైల్వే అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సాంబయ్య, మేనేజర్ రమేశ్, ఇంజినీరింగ్ ఆఫీసర్ రంజిత్, వర్క ఇన్‌స్పెక్టర్ అఫ్రోజ్, కాలనీల జేఏసీ అధ్యక్షుడు మన్మథ రెడ్డి, హరి, విగ్నేష్, రమేశ్, పరమేశ్, ప్రశాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి, వైఎస్ రాజు, పరశురాంరెడ్డి, సురేశ్, శ్రీనివాస్, ఫరీద్,బాలకృష్ణ గుప్తా, ఉమేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

చిన్న చర్లపల్లిలోని సిల్వర్ ఓక్ బంగ్లా ఎదురుగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, చర్లపల్లి ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం ప్రారంభించారు.

– చర్లపల్లి, జనవరి 27

'కాల్వకట్ట బ్రిడ్జిని పూర్తి చేస్తాం..'

రామంతాపూర్,జనవరి 27: రామంతాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీకాంత్ కాలనీ వద్ద రూ.30 లక్షలతో నిర్మిస్తున్న కాల్వకట్ట బ్రిడ్జిని పూర్తి చేస్తామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి తెలిపారు. శనివారం బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

బోడుప్పల్, జనవరి27: మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు బోడుప్పల్ నగరపాలక సంస్థ 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. శనివారం వాసవినగర్ కాలనీ చౌరస్తా మెయిన్ రోడ్డును రూ.12.50లక్షల నిధులతో బీటీ రోడ్డు పనులను డీఈఈ శారదతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, కోటేశ్వర్ రావు, సురేందర్‌రెడ్డి, రవి. సుబాశ్, బుచ్చయ్య, క్రాంతి, యాదగిరి, బాలరాజు, మనోజ్, సతీశ్, లోకేశ్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం తీరుకు వ్యతిరేకంగా నిరసన

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఏఐకేఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

శామీర్‌పేట, జనవరి 27: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జిల్లా రైతు సంఘం, బీకేఎంయూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం శామీర్‌పేట మండల కార్యాలయాల సముదాయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డీజీ సాయిలుగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్యామల వెంకట్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రాములుగౌడ్, ఏఐకేఎస్ జిల్లా కోశాధికారి పి.చంద్రయ్య, సహాయ కార్యదర్శి జంగయ్య, చైతన్య, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్

శామీర్‌పేట, జనవరి 27 : ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న తూంకుంట జడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ శనివారం స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశం, ఉపాధ్యాయులు తిరుమలేశ, నాగ శారద, అన్నపూర్ణ, అమీనా, వనజ, వరలక్ష్మి, శ్రీదేవి, మంజుల, శైలజ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

టోర్నీ కప్ అందుకున్న విజేతలు జట్టు

మేడ్చల్ రూరల్, జనవరి 27: యువత క్రీడల్లో రాణించాలని మేడ్చల్ జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందగా వారికి ట్రోఫీ కప్‌ను జడ్పీటీసీ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రకాష్, ఉప సర్పంచ్ నర్సింహా, వార్డు సభ్యులు, క్రీడాకారులు ఉన్నారు.

విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టని ప్రభుత్వం

రామంతాపూర్,జనవరి 27 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించడం లేదని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు బుర్ర అనిల్ విమర్శించారు. శనివారం రామంతాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యార్థులకు అండగా నిలుస్తుందని విద్యార్థి లోక భావ